

# పిల్లల కొరకు బైబిలు

## బహుమతులు

# క్రైస్తవులను హింసించడం నుండి క్రీస్తును బోధించేవరకు


**వ్రాసిన వారు**: Edward Hughes
**అనువాదము చేసినవారు**: Paul Prabhakar P.
**వివరించిన వారు**: Janie Forest
**దత్తత చేసుకున్న వారు**: Ruth Klassen


**కథ** 58 **నుండ** 60


**www.M1914.org**

***Bible for Children,*** *PO Box 3, Winnipeg, MB R3C 2G1 Canada*



**అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.**


**తెలుగు** Telugu







దేవుడు
ఫిలిప్పును
ప్రవక్తయైన యెషయా
గ్రంథమును చదువుచు
దానిని అర్థము చేసుకోలేకపోతున్న
ఆ నపుంసకుని వద్దకు నడిపించాడు.
అతడు ఫిలిప్పును ఆహ్వానించాడు.
3


దీని అర్థమేమిటని ఆ నపుంసకుడు ఫిలిప్పును
అడిగాడు. అప్పుడు ఫిలిప్పు నోరుతెరచి ఆ
లేఖనముల భావమును వివరించి
యేసుక్రీస్తును గూర్చి ప్రకటించాడు.
4


ఈ నపుంసకుడు దేవుని
సందేశాన్ని విశ్వసించి యేసును
దేవుని కుమారునిగా అంగీకరించాడు.
వారు నీళ్లున్న ఒక చోటుకి వచ్చినప్పుడు
ఆ నపుంసకుడు– ఇదిగో నీళ్లు; నాకు
బాప్తీస్మమిచ్చుటకు ఆటంకమేమని ఫిలిప్పును అడిగాడు?
5


నీవు నీ హృదయములో విశ్వసించిన యెడల రక్షించబడుదువని
చెప్పినప్పుడు– నేను యేసు దేవుని కుమారుడని నమ్ముచున్నానని
ఆ నపుంసకుడు ఫిలిప్పుతో చెప్పాడు. అప్పుడు
ఫిలిప్పు అతనికి నీళ్లలో బాప్తీస్మమిచ్చాడు.
6


వారు నీటినుండి బయటికి వచ్చినప్పుడు
ఫిలిప్పు దేవుని ఆత్మ చేత కొనిపోబడ్డాడు.
నపుంసకుడు సంతోషించుచు తన
త్రోవను వెళ్లాడు. అతడు మరి
యెన్నడును ఫిలిప్పును చూడలేదు.
7


అయితే కొందరు ప్రజలు క్రైస్తవులను ద్వేషించారు. ఫిలిప్పు స్నేహితుడైన
స్తెఫను యేసును ప్రకటించినందుకు ఆ అల్లరిమూకల చేతిలో మరణించాడు.
తార్సు పట్టణస్థుడైన సౌలు అను యౌవనస్థుడు స్తెఫను చావుకు
సమ్మతించాడు. సౌలు క్రైస్తవులను చాలా ద్వేషించాడు.
8


సౌలు ఇంకను ప్రభువుయొక్క శిష్యులను బెదిరించుటయును హత్యచేయుటకును తనకు ప్రాణాధారమైనట్టు ప్రధాన యాజకుని దగ్గరకు వెళ్లి క్రీస్తును వెంబడించేవారిని బంధించుటకు అధికారమును పొందాడు.
9


సౌలు తాను క్రైస్తవులను హింసిస్తున్నాను అనుకొన్నాడు కాని వాస్తవానికి తాను దేవుని కుమారుడైన యేసును హింసిస్తున్నట్లు తెలుసుకోలేకపోయాడు. ఇప్పుడు సౌలును దేవుడు ఆపాలి, ఎలా?
10


దేవుడు సౌలును బంధించాడు. సౌలు దమస్కుకు ప్రయాణమై పోవుచుండగా ఆకాశము నుండి దేవుని వెలుగు సౌలుమీద ప్రకాశించినది. సౌలు నేలకు పడి ఒక స్వరమును విన్నాడు.
11


ప్రభువా, నీవెవడవని సౌలు అడిగాడు. అందుకు ప్రభువు సౌలుతో– నీవు హింసించుచున్న నజరేయుడైన యేసును అని చెప్పాడు. "లేచి పట్టణములోనికి వెళ్లు, నీవేమి చేయవలెనో నీకు బోధింపబడుతుంది అని ప్రభువు సౌలుతో అన్నాడు."
12


సౌలుతో ఉండిన మనుష్యులు ఆ స్వరమును విన్నారుగాని ఏమియు చూడలేకపోయారు. సౌలు నేలమీదనుండి లేచి తాను చూడలేక పోతునట్లు గ్రహించాడు.
వారు అతనిని దమస్కులోనికి నడిపించారు.
13


సౌలు మూడు దినములు చూపులేక భోజనమేమియు తినలేదు. బహుశా అతడు దమస్కు మార్గములో తాను చూచిన ప్రభువుకు ప్రార్థన చేస్తూ ఉండిఉండవచ్చు.
14













క్రైస్తవులను హింసించడం నుండి క్రీస్తును బోధించేవరకు

ఈ కథను మనము బైబిలులో

అపొస్తలుల కార్యములు **8-9** అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

"నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును"
కీర్తనలు 119:130

దేవునికి తెలుసు మనము చెడుపనులు చేససిమున్నాము అని,
ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు. పాపము వలన వచ్చు జీతము మరణము.

దేవుడు మనలను బహుగాప్రేమించి మనపాపములకు బదులుగా తన కుమారుడైన యేసును సిలువపై మరణించుట కొరకును మరియు మన పాపముల కొరకు శిక్షను భరించుటకును పంపబడెను. యేసే సజీవుడై పరలోకమునకు తిరిగి వెళ్ళెను. ఇప్పుడు మన పాపమును దేవుడు క్షమించును.

నీపాపములనుంచి వెనుతిరగాలి అనుకుంటె, దేవునితో ఈలాగ్లున చెప్పుము: ప్రియమైన దేవా, యేసు నా కొరకు మరణించి తిరిగి సజీవుడైనావని నేను నమ్ముచున్నాను. దయచేసి నాజీవితములోనికి రమ్ము మరియు నాపాపములను క్షమించుము ఆ విదముగా నేను కొత్త జీవితమును పొందెదను. మరియు సదాకాలము నీతో ఉండెదను నేనీ బిడ్డగా జీవించుటకు సహాయము దయచేయుము దేవా. ఆమెన్. యోహాను 3:16

ప్రతీ రోజు బైబిల్ చదివి దేవునితో మాట్లాడుము!